(సమగ్ర తెలుగు దినపత్రిక)
# ప్రజావేదిక
PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 237 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 5-04- 2025 పేజీలు : 6

Digital Edition



## నిరుద్యోగ యువతకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుంది : డిప్యూటీ సీఎం భట్టి

నిరుద్యోగ యువత ఆశలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే.. తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2లో

# ట్రాఫిక్.. క్లియర్!

### ఫ్లై ఓవర్‌తో తీరనున్న ఐటీ కారిడార్ కష్టాలు

- ఐటీ కారిడార్‌లో మరో అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం
- ట్రిపుల్‌ఐటీ, కోకాపేట చౌరస్తా మధ్య 5 కి.మీ ఫ్లైఓవర్
- సిటీలో అతిపెద్ద రెండో ఫ్లై ఓవర్ నిర్మాణానికి చర్యలు
- ₹700 కోట్లతో పనుల అంచనా వేసిన టీజీఐఐసీ
- మెయిన్ సెంటర్లలో స్కైవేల నిర్మాణం
- సిగ్నల్ రహిత సెంటర్‌గా ట్రిపుల్‌ఐటీ జంక్షన్
- మరో 30 ఏండ్ల ముందుచూపుతో అధ్యయనం
- త్వరలోనే పట్టాలెక్కనున్న ఫ్లై ఓవర్ పనులు

సెంట్రల్ డెస్క్, : ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది. ఇది ట్రిపుల్ ఐటీ చౌరస్తా, కోకాపేట ఓఆర్ఆర్ చౌరస్తా మధ్య రానుంది. 2లో





## రాజీవ్ యువ వికాసం పథకం రేషన్ కార్డు ఉంటే సరిపోతుంది: బీసీ కార్పొరేషన్ ఎండీ

అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్న మల్లయ్య బట్టుదరఖాస్తు ముద్రణ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో ఇవ్వాలని సూచన

రేషన్ కార్డు లేకుంట ఆదాయ ధ్రువీకరణ పత్రం జమ చేయాలని సూచనరాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు ఉంటే చాలని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. 2లో

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

### గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలి

- ఇప్పటికే రేవంత్‌కు చాలా టైమ్ ఇచ్చాం
- పథకాల పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది
- ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు
- పథకాల్లో కోతపెడుతూ ప్రజలను బాధపెడుతున్నారు
- ఇంకా ఉపేక్షించాల్సిన అవసరం లేదు
- ఎర్రవల్లి క్షేత్రంలో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ
- పార్టీ లీడర్లకు దిశా నిర్దేశం చేసిన గులాబీ బాస్
- పాల్గొన్న కేటీఆర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల లీడర్లు, ప్రజాప్రతినిధులు



హైదరాబాద్ : 15 నెలల రేవంత్ పాలనలోని వైఫల్యాలను మరింత సమర్ధవంతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ అదినేత కెసిఆర్ పార్టీ నేతలను కోరారు.. ఇప్పటికే కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఇక ఉపేక్షించాల్సి అవసరం లేదని తేల్చి చెప్పారు..



## మేం చెబితే వింటారా? ప్రభుత్వం పట్టించుకోదన్న కామ్రేడ్

- రాజకీయ మిత్రత్వం వేరు, ఇప్పటి సమస్య వేరు
- హెచ్‌సీయూ భూముల విషయంపై స్పందించిన నారాయణ
- భూములు అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము
- మీడియాతో సీపీఐ నేత సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, : రాజకీయ మిత్రత్వం వేరు.. ప్రభుత్వం తాము చెప్పింది వింటుందా? అని సీపీఐ జాతీయ సహాయ కార్యదర్శి నారాయణ అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 2లో



## గ్రూప్-1 నియామకాలకు సుప్రీం కోర్టు లైన్ క్లియర్

ఢిల్లీ: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ జాబితా టీజీపీఎస్సీ విడుదల చేసింది.



కళ్లాల్లో ఆరబోసిన పంట అంతా వర్షంపాలు
నీళ్లలో కొట్టుకుపోయిన మక్కజొన్న, మిర్చి
ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు
మరో రెండ్రోజులూ వర్షాలుంటాయన్న వాతావరణశాఖ
జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచనలు

# చేతికొచ్చిన పంట నీళ్ల పాలు

### భారీగా నష్టపోయిన రైతులు

- కళ్లాల్లో ఆరబోసిన పంట అంతా వర్షంపాలు
- నీళ్లలో కొట్టుకుపోయిన మక్కజొన్న, మిర్చి
- ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు
- మరో రెండ్రోజులూ వర్షా లుంటాయన్న వాతావరణశాఖ
- జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచనలు

బయ్యారం, :అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలు నీళ్ల పాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గురువారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఏజెన్సీ గ్రామాల్లో పెద్ద ఎత్తున యాసంగిలో మక్కజొన్న సాగు చేయగా పంట చేతికి రావడంతో విక్రయించేందుకు కళ్లాల్లో ఆరబెట్టారు. 2లో



## హెచ్‌సీయూలో జింకను చంపిన కుక్కలు.. రాహుల్ చేతికే ఆ రక్తపు మరకలు : కేటీఆర్

హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. 2లో

## నిరుద్యోగ యువతకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుంది : డిప్యూటీ సీఎం భట్టి

నిరుద్యోగ యువత ఆశలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే.. తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో ఈరోజు (శుక్రవారం) నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. " రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో.. ముందంజలో ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పిన సందేశాన్ని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేయాలనుకుంటున్నాను." అని అన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు.




ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

రూ.9 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలు..

రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే%ొ% కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు.

ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం రూ.9 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.

ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు..

హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం%ొ% అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి రూ.లక్ష 84 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళ్తున్నదని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, విద్యుత్ ఎనర్జీ సిఎండి సందీప్ కుమార్ సుల్తానీయా, సంబంధిత అధికారులు, అభ్యర్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ వైఫల్యాలను ఎండగట్టండి బిఆర్ఎస్ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



హైదరాబాద్ : 15 నెలల రేవంత్ పాలనలోని వైఫల్యాలను మరింత సమర్దవంతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ అదినేత కెసిఆర్ పార్టీ నేతలను కోరారు.. ఇప్పటికే కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఇక ఉపేక్షించాల్సి అవసరం లేదని తేల్చి చెప్పారు..బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నేడు ఎర్రవెల్లి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ మహాసభ గురించి నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జన సమీకరణతో పాటు పలు కీలక అంశాలపై కేసీఆర్ వారితో చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, ప్రజాపాలన అంటూ ప్రజలను కాంగ్రెస్ సర్కార్ అష్టకష్టాలకు గురిచేస్తున్నదని అన్నారు.. పథకాలలో కోతలు పెడుతూ ప్రజలను ఇబ్బంది పెడతున్నదని అన్నారు.. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేదని కెసిఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాలనే గ్రామ స్థాయి ప్రజలకు సైతం తెలిసి విధంగా గులాబీ శ్రేణులు ప్రచారం చేయాలని పిలుపు ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్, వాణిదేవి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్, ముఠా జైసింహా, మాజీ చైర్మన్ క్రిశాంక్ మన్నెతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట నీళ్ల పాలు : బయ్యారంలో భారీగా నష్టపోయిన రైతులు

**కళ్లాల్లో ఆరబోసిన పంట అంతా వర్షంపాలు**
**నీళ్లలో కొట్టుకుపోయిన మక్కజొన్న, మిర్చి**
**ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు**
**మరో రెండ్రోజులూ వర్షాలుంటాయన్న వాతావరణశాఖ**
**జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచనలు**

బయ్యారం, :అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలు నీళ్ల పాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గురువారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఏజెన్సీ గ్రామాల్లో పెద్ద ఎత్తున యాసంగిలో మక్కజొన్న సాగు చేయగా వంట చేతికి రావడంతో విక్రయించేందుకు కళ్లాల్లో ఆరబెట్టారు. ఈ క్రమంలో ఒక్కసారిగా అకాల వర్షం కారణంగా మక్కజొన్న పంట తడిసి ముద్దయింది. మిర్చి పంట చివరి దశకు చేరుకోగా విక్రయించేందుకు కల్లాల వద్ద అరబెట్టగా వర్షం కారణంగా తడిసిపోయింది.

వర్ష సూచన ఉండడంతో పంటలను టార్పాలిన్ కప్పి కాపాడేందుకు రైతులు యత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టిన పంటకు నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో గురువారం రాత్రి ఓ ఇంట్లోని కొబ్బరి చెట్టుపైపిడుగు పడటంతో స్థానికులు భయాందోళన చెందారు.

**మరో రెండు రోజులు వానలు**

తెలంగాణలో రాగల రెండు రోజుల్లో వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు వివిధ జిల్లాలకు ఆరెంజ్ , ఎల్లో హెచ్చరికలను జారీచేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్లగొండ, సూర్యాపేట, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ , మలాజ్‌గిరి, వికారాబాద్, జనగాం తదితర జిల్లాల్లో అకడకడా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని తెలిపింది.

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల**
**దెబ్బతిన్న పంటలపై ప్రాథమిక నివేదిక అందించాలన్న మంత్రి**
**మార్కెట్లోకి వచ్చిన పంట ఉత్పత్తులను కాపాడాలని ఆదేశాలు**

అకాల వర్షాలు, వడగళ్లతో పంటలు దెబ్బతినే ప్రమాదం నెలకొన్న నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పంటలకు జరిగిన నష్టాన్ని త్వరితగతిన అంచనా వేసి, ప్రాథమిక నివేదికను వెంటనే అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. మార్కెట్లకు చేరుకున్న పంట ఉత్పత్తులను జాగ్రత్తగా కాపాడాలని మంత్రి తెలిపారు. వర్షం కారణంగా పంట నష్టపోవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే, ఇప్పటికే కొనుగోలు చేసిన ఉత్పత్తులను వర్షానికి లోనుకాకుండా వెంటనే గోడౌన్లకు తరలించాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం కలగకుండా, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

## మేం చెబితే వింటారా? ప్రభుత్వం పట్టించుకోదన్న కామ్రేడ్

**రాజకీయ మిత్రత్వం వేరు, ఇప్పటి సమస్య వేరు**
**హెచ్‌సీయూ భూముల విషయంపై స్పందించిన నారాయణ**
**భూములు అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము**
**మీడియాతో సీపీఐ నేత సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,** : రాజకీయ మిత్రత్వం వేరు.. ప్రభుత్వం తాము చెప్పింది వింటుందా? అని సీపీఐ జాతీయ సహాయ కార్యదర్శి నారాయణ అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాజకీయాలు మిత్ర బంధాలు వేరు.. ప్రస్తుత హెచ్‌సీయూ భూముల సమస్య వేరు అని చెప్పారు. రాజకీయాల్లో ఎవరికి ఎవరు శాశ్వత మిత్రులు కాదు.. శాశ్వత శత్రువులు కాదని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సీయూకు భూములు కేటాయించారని వివరించారు. భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై పడిందన్నారు.

ఆ భూములను కేర్ ఆస్పత్రి యాజమాన్యం అడిగింది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి కేర్ ఆస్పత్రి యాజమాన్యం కూడా ఆసుపత్రి కోసం ఇవ్వాలని కోరిందని నారాయణ తెలిపారు. అయితే విద్య వ్యవస్థకే ఆ భూములని వినియోగించాలని అప్పట్లో తాము కోరినట్లు గుర్తు చేశారు. విద్య వ్యవస్థ విస్తృతికి ఈ భూములను ఉపయోగించాలని కోరారు. ప్రభుత్వ భూములు అమ్మ కూడదన్నారు. ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల విషయంలో పునరాలోచించాలని, వెంటనే ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

భూములు అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా?

యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దని నారాయణ అన్నారు. విద్యార్థులను కొడుతుంటే.. భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా? అని అన్నారు. వక్ఫ్ బిల్ పై నారాయణ మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని అన్నారు. రెండు సభలను బుల్డోజ్ చేశారని, రాజ్యాంగానికి ఏం విలువ ఉందని మండిపడ్డారు. పార్లమెంటులో బిల్లు అయినప్పటికీ కూడా బయట మా ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు.

## హెచ్‌సీయూలో జింకను చంపిన కుక్కలు.. రాహుల్ చేతికే ఆ రక్తపు మరకలు : కేటీఆర్

హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం ??నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది.

ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## ట్రాఫిక్ క్లియర్?! ఫ్లై ఓవర్?తో తీరనున్న ఐటీ కారిడార్ కష్టాలు

3 నెలల పాటు అధ్యయనం చేసి, తర్వాతి రెండున్నరేళ్లలో ఫ్లై ఓవర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని టీజీఐఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. వంతెన నిర్మాణ పనులు పూర్తయితే హైదరాబాద్ సిటీలో రెండో పొడవైన ఫ్లై ఓవర్‌గా నిలుస్తుంది. ట్రిపుల్ ఐటీ చౌరస్తా నుంచి కోకాపేట (జీఏఆర్ చౌరస్తా) వరకు లక్షకు పైగా వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఆరు వరుసల రహదారి మార్గం అందుబాటులో ఉన్నా, ట్రిపుల్ ఐటీ, విప్రో, ఐసీఐసీఐ, సియంట్ కూడళ్లలో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోతున్నాయి.

మెయిన్ సెంటర్లలో స్కై వేలు..

ఈ ప్రాంతంలో ఐటీ సంస్థల పనివేళలు ఒకేలా ఉండటంతో ఉదయం, సాయంత్రం ఆయా కూడళ్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. వర్షం వస్తే పరిస్థితి దారుణంగా మారుతోంది. ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో రహదారిని అభివృద్ధి చేయాలని టీజీఐఐసీ నిర్ణయించుకుంది. రోడ్డును విస్తరించి, ఫుట్‌పాత్‌లు, కేబుల్ వైర్ల కోసం డక్ట్‌లు, కూడళ్లలో స్కై వాక్‌వేలు అందుబాటులోకి రానున్నాయి. ఎవరికి ఉపయోగం అంటే..నల్లగండ్ల, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి ప్రాంతాల నుంచి విప్రో చౌరస్తా మీదుగా నియోపొలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐటీ సంస్థలకు వెళ్లే వాహనదారులకు. ఈ ఫ్లై ఓవర్ ఎంతో ఉపయోగంగా మారనుంది. నిజాంపేట, మియాపూర్, హఫీజ్‌పేట, కొండాపూర్, గచ్చిబౌలి, డీఎల్ఎఫ్ తదితర ప్రాంతాల నుంచి ట్రిపుల్ ఐటీ కూడలి మీదుగా నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు వెళ్లే ఐటీ ఉద్యోగులకు కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఆయా ప్రాంతాల వారు మెయిన్ సెంటర్ల వద్ద ఆగకుండా ఫ్లై ఓవర్ మీదుగా ఆఫీసులకు ఈజీగా చేరుకోవచ్చు.సిగ్నల్ రహిత సెంటర్‌గా ట్రిపుల్ ఐటీ చౌరస్తా

నాలుగు రోడ్లను కలిపే ట్రిపుల్ ఐటీ చౌరస్తాను సిగ్నల్ రహిత కూడలిగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ పనులను చేపట్టింది. ఈ జంక్షన్‌లో రెండు ఫ్లై ఓవర్‌లు, రెండు అండర్‌పాస్‌లను నిర్మిస్తోంది. విప్రో చౌరస్తా, ఐసీఐసీఐ బ్యాంకు చౌరస్తాల్లోనూ ఫ్లై ఓవర్‌లు, అండర్ పాస్‌లు నిర్మిస్తామని జీహెచ్ఎంసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐటీ సంస్థలకు 30 ఏళ్ల పాటు ట్రాఫిక్ కష్టాలు తలెత్తకుండా పొడవైన ఫ్లై ఓవర్ నిర్మాణానికి టీజీఐఐసీ ముందడుగు వేసింది. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వ్యయం అంచనా ?700 కోట్లుగా ఉండగా.. దీని పొడవు 5 కిలోమీటర్లు, 24 మీటర్ల వెడల్పుతో ఫ్లై ఓవర్? నిర్మాణం జరగనుంది.

## రాజీవ్ యువ వికాసం పథకం రేషన్ కార్డు ఉంటే సరిపోతుంది: బీసీ కార్పొరేషన్ ఎండీ

**అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్న మల్లయ్య బట్టు**
**దరఖాస్తు ముద్రణ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో ఇవ్వాలని సూచన**
**రేషన్ కార్డు లేకుంట ఆదాయ ధ్రువీకరణ పత్రం జమ చేయాలని సూచన**

రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు ఉంటే చాలని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఈనాడు-ఈటీవీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డు ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు లేనివారు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలని ఆయన సూచించారు. రాయితీ రుణల పథకం మొత్తం నాలుగు కేటగిరీలుగా విభజించబడిందని ఆయన వివరించారు. రూ. 50 వేల పథకానికి ప్రభుత్వం 100 శాతం రాయితీని, రూ. 1 లక్ష పథకానికి 90 శాతం రాయితీని అందిస్తుందని ఆయన తెలియజేశారు.

## పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్ఎం, పాఠశాల సిబ్బంది మెనూ ఉండదు, టీచర్లు ఉండరు పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్ఎం,సిబ్బంది



అశ్వరావుపేట ( మార్చి 4 )ప్రజా వేదిక ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం, సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొదెబోయిన సాయి శుక్రవారం సందర్శించి ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్, సాయి మాట్లాడుతూ స్థానిక హెచ్ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామమాత్రం పెట్టి ఆడుకోమని ఆశ్రమ పాఠశాలను మధ్యాహ్నం ఒకటి దాటితే గాలికి వదిలేస్తున్నారు అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం కూడా మెనూ ప్రకారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు వాష్ రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్ రూమ్ లకు వెళ్లాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళు తున్నారన్నారు. అడగడానికి సదరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, కనీసం వాచ్మెన్ కూడా మధ్యాహ్నం 1 దాటితే అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏ ఉపాధ్యాయులు కూడా కోటర్స్ లో ఉండడం లేదన్నారు. విద్యార్థులను మధ్యాహ్నం సమయంలో మండుటెండలో గ్రౌండ్ లోను, ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పిల్లలు ఇష్టానుసారంగా బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారన్నారు . కనీసం వాచ్మెన్ కూడా కాపలాకి ఉండకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, సదరు నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులాల ఫలితాలలో బాల తెలుగు విద్యార్థుల ప్రతిభ



నేలకొండపల్లి ఏప్రిల్ 4 ప్రజావేదిక ప్రతినిధి

మండల కేంద్రంలోని బాల వెలుగు పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకులాల 5 వ తరగతి లో ప్రవేశాల ఫలితాలలో ప్రతిభ చూపారు.మొత్తం 16 మంది విద్యార్థులకు గాను, 11 మంది వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. శుక్రవారం విడుదల చేసిన గురుకులాల ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈశ్వర్(నాగార్జున్సాగర్), ప్రవీణ్(మరిపెడ), సంజయ్కుమార్ (మహబూబాద్), శ్రీనాధ్నయక్ (రఘునాధపాలెం), వికాస్ (రఘునాధపాలెం), యువరాజ్ (సింగారెణి), చరణ్కుమార్ (నేరేడుచర్ల), బీ.కుమారి (వైరా), బిందు (వైరా), సిందూ (భద్రాచలం), ఇస్లావత్ దీక్షత్(లంకపల్లి) గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు బాలవెలుగు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెదవల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ - సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు

ప్రతిభ సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు..

## రెండు బైక్లు డీ... వ్యక్తికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి ఏప్రిల్ 4

ప్రజావేదిక ప్రతినిధి :



మండలం లోని రెండు బైక్లు డీకొని ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం వద్ద ఉనన టోల్ గేట్ వద్ద శుక్రవారం రెండు బైక్లు డీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఖమ్మం కు చెందిన బ్యాంక్ ఉద్యోగి పాపాచారీ కి తీవ్ర గాయాలైయ్యాయి. టోల్ గేట్ సిబ్బంది 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. మరో ఇద్దరు కు స్వల్పగాయాలైయ్యాయి.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధం





అశ్వరావుపేట ( మార్చి 4 ) ప్రజా వేదిక ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చల్లా రామకృష్ణ గారికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టం వాటిల్లింది షార్ట్ సర్క్యూట్తో ఈరోజు ఉదయం ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం చుట్టుముట్టాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైంది. చల్లా రామకృష్ణ కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన చల్లా రామకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ గారు, మాజీ జడ్పిటిసి బత్తుల అంజి గారు, తిరుపతి రెడ్డి గారు, పత్తి లాల్ గారు, అమర్ సింగ్ గారు, మహిళా మండల అధ్యక్షురాలు పద్మ గారు, పాలకుర్తి రవి గారుఅవినాష్ గారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు







ఖమ్మం ఏప్రిల్ 4 ప్రజావేదిక ప్రతినిధి:

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పొంగులేటి యువసేన కమిటీ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ఏప్రిల్ 3 4 5 తేదీలలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండో రోజు కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఖమ్మం వర్సెస్ కృష్ణ జిల్లా, బోడియా తండా వర్సెస్ చంద్రు తండా ఈ పోటీని ఎస్సైలు దివ్యశ్రీ , శ్రీధర చారి టాసు వేచి ప్రారంభించారు.2 వ రోజు ప్రారంభమైన కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. సాగుతున్న పోటీల్లో నువ్వా నేనా అన్నట్టు రసవత్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి (భర్త) ముద్ర బోయిన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు దంతాల శ్రీనివాసరావు, అంబాల నాగేశ్వరరావు, అయిత గాని నాగరాజు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మద్దెల విజయలక్ష్మి, కొండ విజయ , శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మీనారాయణ, అయితే గాని నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య ఐతగాని రాంగోపాల్ మద్దెల ఉపేందర్ గోపి లక్ష్మయ్య అని రంగయ్య మొక్క రమణ, గోపి లక్ష్మయ్య అంబాల శరత్ సింహాద్రి రంగయ్య గోపే రాంబాబు కత్తి వెంకన్న కొండ వెంకన్న (టీచర్) గోపి రవి, బాలబోయిన గోపీ కాసాని వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు ఆయిల్ ఫెడ్ కు

# కృతజ్ఞతలు తెలిపిన ఏపీ రైతు నేతలు



అశ్వారావుపేట:ఆంధ్రప్రదేశ్ ఫాం ఆయిల్ ఓఈఆర్ (నూనె శాతం) 19.36 గా నిర్ధారణ అయింది.వాస్తవానికి తెలంగాణ లో కంటే మూడు దశాబ్ధాల నాడే ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఫాం ఆయిల్ సాగు విస్తరించి ఉన్నప్పటికీ అక్కడ పరిశ్రమలు పురాతనమైనవి కావడంతో నూనె శాతం తక్కువుగా వస్తుందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఓఈఆర్ ప్రామాణికంగా గెలలు ధర చెల్లించాలని ఏపీ స్టేట్ ఆయిల్ ఫాం ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అక్కడి ప్రభుత్వాన్ని డిమాండ్ తెలంగాణ ఫార్ములా ప్రకారం నాటి ప్రభుత్వం చెల్లించింది. ప్రస్తుత ప్రభుత్వం ఏపీ ఫాం ఆయిల్ దిగుబడి శాతం నిర్ధారణ కు నిర్ణయించడంతో బుధవారం,గురువారం రెండు రోజులు పాటు అశ్వారావుపేట ఆయిల్ఫెడ్ పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ ఆయిల్ఫెడ్ రైతులు పండించిన 862 టన్నుల గెలలు ను క్రస్సింగ్ చేసారు.దీంతో 19.36 శాతం నూనె దిగుబడి వచ్చినట్లు స్థానిక పరిశ్రమ మేనేజర్ ఎం.నాగబాబు శుక్రవారం తెలిపారు. ఏపీ ఆయిల్ ఫాం గెలలు ను తెలంగాణ పరిశ్రమలో క్రస్సింగ్ చేసే అవకాశం కల్పించిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు,టీజీ ఆయిల్ ఫెడ్ యాజమాన్యానికి ఏపీ ఆయిల్ ఫాం ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొబ్బా రాఘవరావు కృతజ్ఞతలు తెలిపారు.





# అరకేజీ ధాన్యం తరుగు తీసినా
# జైలుకు పంపిస్తాం.





**శ్రీరామనవమి తరువాత**
**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం.**
**రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు.**
**రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

నేలకొండపల్లి ఏప్రిల్ 4
ప్రజావేదిక బ్యూరో:

రాష్ట్రంలో మిల్లర్లు రైతుల వద్ద ధాన్యం కటింగ్ పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారుల ను ఆదేశించారు. మండలం లోని కట్టుకాచారం లో బీటీ రోడ్డు కు శంఖుస్థాపన చేశారు. బోదులబండ లో ధాన్యం కొనుగోలు కేంద్రంను, అనంతనగర్ లో నూతన విద్యుత్ సబ్బే స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడారు... రాష్ట్ర వ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని సూచించారు. మిల్లర్లు రైతుల వద్ద అరకేజీ లిధాన్యం తరుగు తీసినా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పేదలసమస్యలు పరిష్కారం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ను తెచ్చుకున్నామని అన్నారు. అనాటి ప్రభుత్వ పెద్దమనిషి రూ. 7.19 లక్షల కోట్లు అప్పులు చేశారని అన్నారు. రైతును రాజు ను చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రూ. 20 వేల 6 వందల కోట్ల ను 25.65 లక్షల మంది రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతుబంధు రూ. 10 వేలు ఇస్తానని ఇవ్వలేక పోయారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 12 వేల రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. వేస్తే ఉరే అని రైతులను గత ప్రభుత్వంలో పెద్ద మనిషి అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం కు మద్ధతు ధర తో రూ. 500 బోనస్ ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నప్పటికీ శ్రీరామనవమి తరువాత ఇందిరమ్మ ఇళ్ల ను పార్టీలకతీతంగా కట్టించి తీరుతామని అన్నారు. రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పాలేరు లో రూ. 950 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యుత్ ను సరఫరా చేసేందుకు నూతన విద్యుత్ సబేస్టేషన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీలు కట్టుకుంటూ మరోక పక్క అభివృద్ధి, సంక్షేమం వెనక పడకుండా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సంస్థ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విద్యుత్ సీఈ రాజుచౌహాన్, స్.ఈ.శ్రీనివాసచారీ, జేడీఏ పుల్లయ్య.డీఎస్ వో శ్రీలత, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వజ్జా రమ్య,నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరినాగరాజు, బొందయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, బోయిన వేణు, వివిధ సోసైటీ చైర్మన్ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.